

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 236 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 23, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అడ్డకాడ కూలీలను ఆదుకోవాలి





**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

రేక్కాడితే గాని డొక్కాడని బతుకులు ఏ పనికైనా గుర్తొచ్చేది కూలీలేనని డాక్టర్ బరిగెల శివ కూలీల పట్ల తన అభిమానాన్ని వ్యక్తపరిచారు.గ్రామాలను వదిలి పట్టణాలకు చేరుకొని పనులు చేయాల్సిన దుస్థితి కూలీ పనులు చేసుకునే ప్రజలకు పట్టిందన్నారు.మైళ్ళ దూరం నడుచుకుంటూ వెళ్లి పని చేసుకుని పైసలు సంపాదించుకుంటేనే జీవనం గడిచే పరిస్థితులు కూలీల కుటుంబాల్లో నెలకొన్నాయన్నారు.కాంట్రాక్టర్ల చేతుల కింద పనిచేసే మేస్త్రీలకు గిట్టుబాటు కుదురుతుండడంతో ఆర్థిక సంపదలకు కొద్దో గొప్పో మేలు జరుగుతుందన్నారు.వలస కూలీలు తెలంగాణ రాష్ట్రంలో పేరుకుపోయి ఉండడంతో సామాన్య కూలీలకు పనులు దొరకక కడు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.కార్మిక శాఖలో పనిచేస్తున్న కూలీల బతుకులు అంతంత మాత్రమేనన్నారు.సద్దికాడ బువ్వతో సర్దిపెట్టుకుంటూ రోజువారి కూలీలుగా మారి పొట్టకూటి కోసం ప్రాణ త్యాగాలు చేసుకుంటున్నారన్నారు. బ్యాంకులలో వందల వేల కోట్ల రూపాయలు రుణాలు పొందిన పారిశ్రామికవేత్తలకు వ్యాపారస్తులకు జీఎస్టీల రూపంలో లోన్లల్లో రాయితీలు కల్పిస్తున్న ప్రభుత్వాలు అడ్డకాడ కూలీలను ఆదుకోవడంలో మాత్రం వెనుతిరిగి చూస్తుందన్నారు.కార్మికులైన గాని కూలీలైన గాని అనారోగ్యాల బారిన పడితే కూడుకు నోచుకోలేని పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు ప్రభుత్వాలు రాయితీల కోసం ఎదురుచూస్తున్న కూలీల పట్ల నాయకులు దయా కనికరం చూపించలేకపోతున్నారన్నారు.కార్మిక చట్టాలు కార్మికుల లబ్ధి కోసం ,కూలీల లబ్ధి కో,సం కాయా కష్టం చేసుకుని బ్రతికే సామాన్య బడుగు జీవుల లబ్ధి కోసం కట్టుదిట్టంగా ఉంటుండగా చాలీచాలని పైసలు ఇస్తూ పనులు చేయించుకుని కూలీలను కార్మికులను సెక్యూరిటీ గార్డులను అత్యంత హీనంగా చూస్తున్నారన్నారు.ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలలో ప్రత్యేక సంక్షేమ పథకం కూలీల కోసం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.కాయకత్వం చేసుకుంటూనే జీవనం సాగేదని లేదంటే పూట గడవడం కష్టంగా మారిపోయే కుటుంబాలు లక్షల్లో కలవన్నారు.నిత్యవసరాల ధరల పెంపు కష్టజీవులైన కూలీలను నిలువునా శాసిస్తున్నప్పుడు

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- అడ్డమీద కూలీల బతుకులు ఆగమవుతున్నాయి
- కష్టజీవుల బతుకులన్నీ కాటిపాలవుతున్నాయి
- కష్టపడి పని చేసుకుంటే తప్ప ఇంటిల్లిపాదికి అన్నం దొరకదు
- కూలి పని కోసం కోటి తిప్పలు పడుతున్నారు
- ఒక్కరోజు పనీ లేకుండా పనిచేయాల్సిందే
- ఎండా లేదు వర్షం లేదు అన్నింటికీ తట్టుకొని కష్టిస్తున్నారు
- సద్దికాడ బువ్వతో సర్దిపెట్టుకొని పూటగడుపుతున్నారు
- పనులు దొరకక బస్సులు ఉంటున్న కూలీలు
- కార్మిక చట్టాలకు సరి సమానంగా లబ్ధి పొందని కూలీలు
- ఉపాధి హామీ పథకాలలో పనులు దొరకక పస్తులు ఉంటున్నారు
- ప్రభుత్వాలు ఆదుకోవాలి కూలీ కార్మికులకు న్యాయం చేయాలి
- డాక్టర్ బరిగెల శివ



## తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్,జులై 22(జై భీమ్ న్యూస్):**

ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలో పలు జిల్లాలకు ఇవాళ రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వీటికి ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం

అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం

కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి

రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు

మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

2

## బిజెపిది బిసి వ్యతిరేక వైఖరి

అందుకే రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోంది

బిసిల కోసం అవసరమైతే ఎంపిలు రాజీనామా చేయాలి

మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

7



## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జులై 22(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

ప్రభుత్వ లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి

పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# అడ్డకాడ 'కూలీలను' ఆదుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ప్రజలు బ్రతికేదిలా అంటూ వాపోయారు.రాత్రింబగళ్లు కష్టపడుటోల్లు సెక్యూరిటీ గార్డుల రూపంలో అటెండర్ల రూపంలో చాలీచాలని జీతాలతో బానిసల కన్నా హీనమైన బతుకును కొనసాగిస్తున్నారు.వ్యవసాయం చేసుకునే కూలీలు కౌలు పని చేసుకునే కౌలు రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు రాక మనోవేదన పడుతున్నారన్నారు.ఔట్సోర్సింగ్ కార్మికుల బతుకులు ఆగమగుతున్నాయని వాటికి తగిన న్యాయం చేయడంలో పరిశ్రమల యజమానులు కార్పొరేట్ వ్యవస్థల యజమానులు ప్రభుత్వ వ్యవస్థల అధికారులు మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నరన్నారు. నాయకులు ఆర్థికంగా బలపడినంత సులువుగా కూలీల కడుపులు నిండలేకపోతున్నాయన్నారు.ఆర్థిక భారాలను తట్టుకోలేని పేద కూలీలు బతుకులు చాలించాల్సిన పరిస్థితులు లెక్కలేనన్ని కనిపిస్తున్నాయన్నారు.ప్రభుత్వాలు ఆదుకుంటే తప్ప ఉన్నపాటుగా కూలీల జీవితాలు కష్టతరమైపోతున్నాయన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ వ్యవస్థలు అత్యంత విలువైన ఆస్తులను సంపాదించుకుంటూ కార్మికులను కట్టు బానిసలుగా చూస్తున్నారు తప్ప జీవనోపాధిని జీవన అభివృద్ధిని జీవన మనుగడను పెంచి కల్పించలేకపోతున్నారన్నారు.కష్టజీవులైన కూలీలకు లేబర్ కార్డులతో పాటు హెల్త్ కార్డులను మంజూరు చేస్తూ ప్రభుత్వం వల్ల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ చూపాలన్నారు.అక్రమ మార్గంలో రాజకీయ నాయకులకు అనుకూలమైన వ్యక్తులకు కల్పించబడు తున్న సంక్షేమ పథకాలను పేదవాళ్ళైన కూలీలకు కల్పిస్తూ తగిన న్యాయం చేయాలన్నారు.రైతు బీమా పథకాలను రైతుల కోసం ఉపయోగించిన రీతిగా కార్మిక బీమా చట్టాన్ని తీసుకొచ్చి అనుకోని రీతులుగా ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రాణాలు చాలిస్తున్న కూలీలకు కార్మిక బీమాను ఏర్పాటు చేసి ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ధరణి రూపంలో ఒకసారి భూభారత రూపంలో మరోసారి రియల్ ఎస్టేట్ కు గిరాకి పడిపోవడంతో భవన నిర్మాణాల కోసం పరిశ్రమల నిర్మాణం కోసం రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ వ్యవస్థల నిర్మాణం కోసం పనిచేసుకోవాల్సిన కూలీలకు పని దొరకక ఆగమవుతుండగా మరోవైపు కూలీల సంఖ్య పెరిగిపోయి, వలస కూలీల సంఖ్య పెరిగిపోయి పనులు తక్కువైపోయాయన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి లేబర్ అడ్డా కాడ కూలీల కోసం ఐదు రూపాయల భోజనాన్ని ఉచితంగా ఏర్పాటుచేసి ఆదుకోవాలని సూచించారు.దేశ సంపద మొత్తం కేవలం 84 మంది పారిశ్రామికవేత్తల దగ్గర మూలిగిపోతుందని దేశ సంపదను దరిద్రుల్లాగా దోచుకొని దాచిపెట్టుకుంటున్న అక్రమాస్తుల దారుల నుండిబ్యాంకుల రుణాల రూపంలో తీసుకున్న డబ్బులను ముక్కు పిండి వసూలు చేస్తూ పేద ప్రజల సంక్షేమానికి కూలీల సంక్షేమానికి కూలీల బీమా కోసం ఉపయోగించాలని సూచించారు.ఆర్థిక లావాదేవీలలో అత్యంత వెనుకబాటులో కొనసాగుతున్న రాష్ట్రాలు ఒక వైపు అప్పుల భారాన్ని ఎదుర్కొంటుంటే మరోవైపు కూలీ కార్మికుల జీవితాలలో ఆకలి బారాలను ఎదుర్కొంటున్నాయన్నారు.అభివృద్ధి సంక్షేమ ఫలాలన్నీ అర్హులైన పేదలకు మాత్రమే చెందాలని సూచించారు.రాష్ట్రంలో కొనసాగించబడుతున్న సంక్షేమ పథకాలు 40శాతం మట్టుకు అనర్హులైన వ్యక్తులకు రాజకీయ నాయకులకు సన్నిహితంగా ఉన్న కుటుంబాలకు లబ్ధి చేకూర్చబడుతున్నాయని వాటన్నిటిని తక్షణమే తొలగించి కడుపేద కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకు ఆకలి చావులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఉచిత రేషన్ కార్డు ద్వారా రేషన్ సరుకులు పొందుకుంటున్న కుటుంబాలకు ఎక్కువ మొత్తంలో లబ్ధి చేకూర్చబడే విధంగా ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.అన్ని ఉన్నోళ్లే అత్యధికంగా లబ్ధి పొందుతుంటే లేనోళ్ల బతికేందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు అత్యంత విశ్వాసం కలగాలంటే కూలి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపాలన్నారు.కూలీలను ఆదుకోవాల్సిన నాయకులు కరకు రాజకీయాలలో మునిగితేలుతూ మైకుల ముచ్చట్లకే పరిమితమవుతున్నారు తప్ప కూలీల పక్షాన నిలబడి కాస్తంత బువ్వ పెట్టే పరిస్థితుల్లో లేరన్నారు.కొన్నిచోట్లలోనైతే రాజకీయ నాయకులు ఎవరికోసం పనిచేస్తున్నారు వాళ్లకే అర్థం కావడం లేదన్నారు.పేదలకు ఇల్లు నిర్మించాలని ప్రభుత్వం చేస్తున్న విశ్వప్రయత్నం బృహత్తరంగా ముందుకు సాగుతుండగా అదే తరహాలో కూలీల జీవితాలకు రక్షణ కలిపిస్తూ వాళ్ల దయనీయమైన స్థితిగతులను భారంగా కాకుండా బాధ్యతగా తీసుకొని ప్రభుత్వాలే మెరుగుపరచాలన్నారు.పల్లెటూర్ల నుండి పట్టణాలకు వస్తు కూలి పని చేసుకొని జీవిస్తున్న కూలీ కార్మికులకు ప్రధాన లేబరడ్డాల కాడ ప్రధాన ప్రాంతాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తూ తలవాల్చుకొనుటకు తగిన విధంగా సహాయపడాలన్నారు. కూలీలు,కార్మికులు,ప్లంబర్లు,వంట మనుషులు,తాపీ కూలీలు,పారా కూలీలు,కార్పెంటర్లు,టైల్స్ వర్కర్లు,పెయింటర్లు,పెట్రోల్ బంకులలో పనిచేసే కూలి కార్మికులు,పరిశ్రమలలో పనిచేసే కూలి కార్మికులు,చేనేత కార్మికులు,రైతు కార్మికులు,గీతా కార్మికులు,కౌలు రైతు కార్మికులు,పాల వ్యాపారం చేసుకునే కార్మికులు,చెప్పులు కుట్టుకునే కార్మికులు,హెూల్ సేల్ షాపులలో పనిచేసే కార్మికులు,వడ్రంగి పని చేసుకునే కార్మికులు,వెల్డింగ్ పని చేసుకునే కార్మికులు,ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాల్లో కూలీలుగా కార్మికులుగా శ్రామికులుగా పనిచేస్తున్న పేదవాళ్ల బతుకులను బాగుపరచాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలన్నారు.దేవాలయాల కాడ మసీదుల కాడ చర్చిల కాడ పొట్టకూటి కోసం అడుక్కునే పేదవాళ్లను వృద్ధులను దివ్యాంగులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలన్నారు.

# బిజెపి బీసీ ద్రోహుల పార్టీ

**రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర రామచంద్రరావుది**

**అందుకే బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో రామచంద్ర రావు విషం గక్కాడు**

**బిజెపిలో కుట్రలు చేస్తూ బీసీలను ఒక్కొక్కరిని సాగనంపుతున్నారు**

**9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చమని చెప్పడం బీసీల విద్రోహ చర్య**

**బీసీ రిజర్వేషన్లపై రామచంద్రరావు 48 గంటల్లోగా తన వాక్యలను ఉపసంహరించుకోవాలి**

**లేదంటే బిజెపి కార్యాలయం ముట్టడిస్తాం**

**బిజెపి బీసీ వ్యతిరేక చర్యలు మానుకోకపోతే తెలంగాణలో ఆ పార్టీ అధికారంలోకి రావడం అసంభవం**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చడం కుదరదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు నిన్న ఢిల్లీలో ప్రకటించడానికి బీసీలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని,బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే బిజెపి బీసీల ద్రోహుల పార్టీగా చరిత్రలో నిలిచిపోతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాదులోని దోమలగూడలో ఉన్న బీసీ భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇతర బీసీ సంఘాల నేతలతో కలిసి ప్రజల శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి గా ఉన్నప్పుడే ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర ఆయనకు ఉందని ఇప్పుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన తర్వాత తొలిసారి చేపట్టిన ఢిల్లీ పర్యటనలో సామాజిక రిజర్వేషన్లపై తనకున్న వ్యతిరేక భావాన్ని, బీసీ రిజర్వేషన్లపై లేనిపోని అబద్ధాలు చెబుతూ తనకున్న విషం వెళ్లగెక్కాడని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50 శాతం సీలింగు విధించిందని చెబుతున్న రామచంద్రరావు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు విషయంలో పరిమితి దాటి 60 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న విషయం స్వతగా న్యాయవాది అయిన ఆయనకు తెలవద? అని జాజుల ప్రశ్నించారు బిజెపి పార్టీలో బీసీ నేతలను పార్టీ నుండి పొమ్మనకుండా పొగ పెట్టి గెంటివేసే కుట్ర జరుగుతుందని, అందుకు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉపరాష్ట్రపతి జనదేవ్ దన్కర్ చేత రాజీనామా చేయించారని, హర్యానా గవర్నర్ దత్తాత్రేయను పదవి నుండి తొలగించారని,బీసీ సీఎం నినాదంతో ఎన్నికలకు వెళ్ళిన బిజెపి కనీసం ప్రతిపక్ష నేత కూడా అత్యంత సీనియర్ అయిన నాలుగు సార్లు శాసనసభ సభ్యులు ఎన్నికైన రాజాసింగ్ ఇవ్వకుండా అవమానించి పార్టీలో నుండి గెంటివేశారని,అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలకు ఇస్తామని నమ్మించి ఇవ్వకుండా మోసం చేశారని, శ్రీనివాస్ గౌడ్ బిజెపి పై మండిపడ్డారు బిజెపి బీసీలను పంపించడం ఉపరాష్ట్రపతి తో ఆగదని భవిష్యత్తులో బీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీని కూడా ప్రధాని పీఠం నుండి దించి వేయడానికి కుట్రలు చేస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు బీసీ రిజర్వేషన్లపై బిజెపి నేతలు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని 42 శాతం బీసీ రిజర్వేషన్లు 10 శాతం ముస్లిం సామాజిక వర్గానికి కేటాయిస్తున్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతుంటే, డాక్టర్ లక్ష్మణ్ మాత్రం బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని చెబుతున్నారని, ఇప్పుడు తీరా రామచంద్రరావు మాత్రం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం కుదరదని చెప్తుండడం చూస్తే బీసీ రిజర్వేషన్ల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి కి వారి మాటలు నిదర్శనమని ఆయన అన్నారు. నాటి మండల కమిషన్ నుండి మొదలుకుంటే నేటి బీసీ రిజర్వేషన్ల వరకు బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నదని దీనిని బిజెపి పార్టీలో ఉన్న బీసీలంత గ్రహించి బిజెపి కి రాజీనామా చేసీ బీసీల నిరసనను తెలియజేయాలని ఆయన కోరారు. బిజెపిలో అగ్రకు అగ్రకులాల హిందువులకు ఒకరకంగా బీసీ హిందువులపై ఇంకొక రకంగా వ్యవహరిస్తూ బీసీ హిందువులపై కక్షగట్టి వివక్షతతో వ్యవహరిస్తుందని ఈ వైఖరి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీసీలంతా ఏకమై బిజెపిని రాజకీయంగా భూస్థాపితం చేస్తారని శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు. 48 గంటల్లోగా బీసీ రిజర్వేషన్లపై బిజెపి పార్టీ కానీ రామచంద్ర రావు గారి చేసినటువంటి వాక్యాలు ఉపసంహరించుకోకపోతే బిజెపి కార్యాలయం ముందు చాకిరేవు నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడిస్తామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘాల నేతలు కుందారం గణేష్ చారి చైర్మన్ బీసీ కుల సంఘాల జేఏసీ కుల్కచర్ల శ్రీనివాసు ముదిరాజ్ కార్యనిర్వాహక అధ్యక్షులు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్,4.బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, రావులకోల్ నరేష్ ప్రజాపతి, గూడూరు భాస్కర్ మేరు, బూడిద మల్లికార్జున్ యాదవ్, పానుగంటి విజయ్,వరికుప్పల మధు,నాగరాజ్ గౌడ్, తారాకేశ్వరి,కడారివెంకటేష్ గౌడ్,పాలకూరి కిరణ్,ఇంద్రం రజక,గణం నరసింహ కూర్మ, సమతా యాదవ్,సంధ్యారాణి, దేవిక,లావణ్య,తదితరులు పాల్గోన్నారు.



## త్వరలో ఆడబిడ్డ నిధి పథకం

**ఇచ్చిన హామీ అమలుకు కసరత్తు**

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి**

**నంద్యాల,జులై 22(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వడివడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకాన్ని కూడా త్వరలోనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆడబిడ్డ నిధి పథకానికి రూపకల్పన చేశారు. ఈ పథకంలో భాగంగా ప్రతి మహిళకు కూటమి ప్రభుత్వం నెలకు రూ.15000 అందించనుంది. ఈ పథకం ప్రకారం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న వారికి బ్యాంకు ఖాతాలో రూ.15000 జమ చేయనున్నారు. ఈ పథకంపై మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఆడబిడ్డ నిధిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లి, ఉద్యోగం వచ్చే వరకు కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధితో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చెప్పిన మాట చేసి చూపించే వ్యక్తి చంద్రబాబునాయుడు అని అభివర్ణించంచారు. మంగళవారం నంద్యాల జిల్లాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను చాలామంది అవహేళన చేశారని... కాని ప్రజలు విశ్వసించారు, గెలిపించారని అన్నారు. దుర్వేసి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో సుంకులమ్మ గుడిని నిర్మిస్తామని మాటిచ్చారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు పూజారికి ప్రతినెల రూ.10 వేలు ఇవ్వనున్నామని ప్రకటించారు. నంద్యాల జిల్లాలో 47 ఆలయాలకు రూ. 43 కోట్లు- కేటాయించామని చెప్పుకొచ్చారు. కాల్వబుగ్గ ఆలయానికి రూ.4కోట్లు- ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల పుస్తకాలపై జగన్ ఫొటో వేయించుకున్నారని విమర్శించారు. రైతుల భూములను ప్రభుత్వ భూమి పేరుతో రుణం తీసుకోవాలని వైసీపీ కుట్ర చేసిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

**ప్రభుత్వ లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి**

**పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం**

**హైదరాబాద్,జులై 22(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ-సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు-చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్మో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పక్కాగా ఫసల్ బీమా యోజన అమలు

**పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించా**

**ఢిల్లీలో టిడిపి కార్యాలయ నిర్మాణం కోసం కృషి**

**టిడిపి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు**

**న్యూఢిల్లీ,జులై 22(జై భీమ్ న్యూస్):**

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు తీరుపై పార్లమెంట్‌లో ప్రస్తావించానని టిడిపి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. ప్రతి పంటకు బీమా ఉండాలని, పంట నష్టం జరగకుండా చూడాలని కోరామని అన్నారు. వైసీపీ రైతు ప్రభుత్వమని చెప్పింది.. కానీ పూర్తిగా రైతులను మోసం చేసిందని ధ్వజమెత్తారు. మంగళవారం ఢిల్లీలో కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పంట బీమా క్లెయిమ్‌లో.. అత్యధికంగా 40 శాతం మంది రైతులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారని వివరించారు. మొత్తం రూ. 6,604 కోట్ల పెండింగ్ బీమా క్లెయిమ్స్‌లో.. ఆంధ్రప్రదేశ్ రైతులకే రూ.2,565 కోట్లు పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. 2022 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 30 లక్షల మంది రైతులు బీమా కోసం ఎదురు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాయలసీమ ప్రాంతం తీవ్రంగా ప్రభావితం అయ్యిందని తెలిపారు. కర్నూల్ జిల్లాలో 4లక్షల మంది, అనంతపురంలో 3 లక్షలు, కడపలో 2 లక్షలు, సత్యసాయి జిల్లాలో 2 లక్షల మంది రైతులు పంట నష్ట బీమా పరిహారాన్ని పొందలేకపోయారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రబీ, ఖరీఫ్ పంటల సీజన్‌లో జగన్ ప్రభుత్వం రైతులని నిర్లక్ష్యం చేసిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. ఇకపోతే ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. దేశ రాజధానిలో టీడీపీ కార్యాలయం ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సూచించారని అన్నారు. ఈ మేరకు కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాలా ఖట్టర్‌ను కలిశామని.. ఢిల్లీలో టీడీపీ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరామని చెప్పుకొచ్చారు. గతంలో టీడీపీ కార్యాలయం కోసం స్థల పరిశీలన జరిగిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గుర్తుచేశారు.

## సంపాదకీయం

# శేషప్రశ్నగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారం !

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే..అనూహ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా చేయడం సహజంగానే ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా...అనుమానాలను రేకెత్తించింది. బెంగాల్ గవర్నర్‌గా ఆయన పనితీరును ప్రశంసించిన మోడీ అనూహ్యంగా ఆయనను ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. వెంకయ్యనాయుడు పదవీకాలం ముగియగానే పొడిగించమో లేదా..రాష్ట్రపతిగా ప్రమోషన్ ఇవ్వడమో జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే అవేవీ జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత అన్నీ అనూహ్యాలే జరుగుతున్నాయి. అద్వానీని రాష్ట్రపతిని చేస్తారని అంతా భావించారు. బిజెపి శ్రేణులు గట్టిగా నమ్మారు. కానీ రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీని అవమానించారు. ఈ దేశానికి ప్రధాని కావాలని గట్టిగా నమ్మి పార్టీ కోసం కృషి చేసిన అద్వానీకి మోడీ అడ్డుపడ్డాడు. ఆతరవాత రాష్ట్రపతిని చేస్తారని అనుకుంటే...అప్పుడు కోవింద్ తెరపైకి వచ్చారు. ఇక అద్వానీ శకం ముగిసింది. మురళీమనోహర్ జోషి శకం ముగిసింది. పాతతరంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో ఉన్నారు. వెంకయ్యనాయుడును పార్టీ నుంచి తప్పించే క్రమంలో ఉపరాష్ట్రపతిని చేసి, ఆ తరవాత ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు ధన్‌ఖడ్ రాజీనామా కూడా అనూహ్యమే అయినా మోడీ వ్యూహం ఉండేవుంటుంది. పార్లమెంటు ప్రారంభంకావడం, తొలిరోజే అనూహ్యంగా విపక్షాలు వివిధ అంశాలపై చర్చకు పట్టుబట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎందుకు రాజీనామా చేశారన్న ప్రశ్న ఉదయిస్తోంది. అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజీనామాను ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయ న్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు- పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. 2022లో ఎన్డీయే తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. కానీ అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖఢ్ రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది.ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటనలు దన్‌కడ్ రాజీనామా వెనక ఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభ లో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదించడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రంతో విభేదాలు వచ్చాయని పుకార్లు కూడా వచ్చాయి. ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదల య్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు. తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు- లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సహకరించిన వారికి ధన్‌ఖడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధానమంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలే అయినా ఇంకా ఇతరత్రా ఏ కారణాలు ఉన్నాయన్నది కాలక్రమంలో తెలుస్తుంది. అయితే ధన్‌ఖడ్ మోడీకి ఇష్టమైన వ్యక్తిగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..అంతే అనూహ్యంగా రాజీనామా చేసి వెళ్లిపోవడమనే చర్చ మాత్రం అనుమానాలను రేకెత్తిస్తూనే ఉంటుంది.

## ఇడి విచారణకు సమయం కావాలి

**నేటి విచారణకు హాజరు కాలేనన్న రానా**

**హైదరాబాద్,జులై 22(జై భీమ్ న్యూస్):**

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇడి విచారణకు సమయం కావాలని నటుడు దగ్గుబాటి రానా కోరారు. ఈడీ జారీ చేసిన సమన్ల ప్రకారం రానా దగ్గుబాటి జూలై 23న విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే నేటి విచారణకు రానా దగ్గుబాటి హాజరు కావట్లేదు. ఈ విచారణకు మరింత సమయం కావాలని ఈడీని రానా కోరినట్లు సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ టాలీవుడ్‌తో పాటు పలు ఇండస్ట్రీలో ఉన్న సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న వారిలో రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులు ఉన్నారు. వీరికి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారణ జరుపుతోంది. ఈ యాప్‌ల ద్వారా కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ అనుమానిస్తోంది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ సెలబ్రిటీ-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేసులు నమోదు చేసింది. రానా దగ్గుబాటి గతంలో జంగ్లీ రమ్మీ అనే యాప్‌ను ప్రమోట్ చేశాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే, రానా పీఆర్ టీమ్ దీనిపై స్పందిస్తూ.. చట్టబద్ధంగా ప్రభుత్వం ఆమోదించిన గేమింగ్ యాప్‌లకు మాత్రమే రానా బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించాడని ఆ ఒప్పందం 2017లోనే ముగిసిందని అతడి టీమ్ తెలిపింది.

# మావోయిస్టు వారోత్సవాలలో భాగంగా ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత వాహన తనిఖీలు

**ములుగు, జై భీమ్ న్యూస్**

జులై 28 నుంచి ఆగస్టు 3 వరకు రానున్న వారం రోజులలో మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ముందస్తుగా ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని పత్తిపల్లి శివారు లో ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన, ఏజెన్సీలో తమ ఉనికిని కాపాడుకునేందుకు మావోయిస్టులు ఏదో ఒక ప్రాంతంలో,దుశ్చర్యలు కు పాల్పడే అవకాశం ఉందని ముందస్తుగా మరింత అప్రమత్తం అయ్యారు.ఈ సందర్భంగా వచ్చే పోయే వాహనాల ను తనిఖీలు నిర్వహించి అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని రాబట్టారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.







## మద్యనిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి దోపిడీ

**వైసిపి హయాంలో ఏరులై పారిన అక్రమ మద్యం**
**నిధులు దోచుకుని...ప్రజల ప్రాణాలు మింగేశారు**
**రప్పారప్పా అని బెదిరిస్తే..బెదిరే వారు లేరు**
**బదిరింపు రాజకీయాలను జగన్ మానాలి**
**మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

**అమరావతి,జులై 22(జై భీమ్ న్యూస్):**

మద్యం నిషేధిస్తామని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చి ఏం చేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మద్యం ఏరులై పారించిందని ఆరోపించారు. మద్య నిషేధం నినాదంతో అధికారంలోకి వైసీపీ వచ్చిందని.. కానీ ఆ హామీని జగన్ మర్చిపోయారని మండిపడ్డారు. అనేక మందికి నాసిరకం మద్యంతో లివర్ దెబ్బ తిని ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు.మంగళవారం పవన్ మీడియతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయానికి అనేక మంది బాధితులు వచ్చారని.. ఇప్పుడు మద్యం కుంభకోణంలో అనేక మంది అరెస్టు అవుతున్నారని తెలిపారు. ఒకవైపు నిధులు తినేశారు.. మరోవైపు జనం ప్రాణాలు తీశారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అయినా ఇంకా బెదిరింపుల ధోరణితో జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఇటువంటి కాగితపు బెదిరింపులకి ఎవరూ భయపడరని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లు చాలా చూశామని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడ నిలబడ్డామని... ఇంతటి ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చామని ఉద్ఘాటించారు. అవినీతి, అడ్డగోలుగా వ్యవహరించి కూడా ఇంకా ఎందుకు అరుస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వారి అరుపులను పట్టించుకోదని చెప్పుకొచ్చారు. వాళ్లు రప్పా రప్పా అంటే తాము మెడలు కోయించు కోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. వాళ్లు కోస్తామంటే తాము మరోవైపు నుంచి మెడ చూపిస్తామా..అని ప్రశ్నించారు. ఇక్కడ ఎవరూ అంత తేలికగా లేరని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. రాజధాని అమరావతి భూ సమీకరణపై తన నిర్ణయాన్నిఇప్పటికే సీఎం చంద్రబాబుకి చెప్పానని.. సీఎం కూడా తన అభిప్రాయంతో ఏకీభవించారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అందరిని ఒప్పించి వాళ్లను కూడా భాగస్వాములుగా చేసి ముందుకు వెలుదామని చెప్పానని.. అందుకు సీఎం కూడా ఒప్పుకున్నారని తెలిపారు. మనం అమరావతి ఏకైక రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. అందుకనే వివాదాలు చేయకూడదని చెప్పానని అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని ఉద్ఘాటించారు. మంచి సినిమా కథలు వస్తే నిర్మాతగా వ్యవహరిస్తానని.. ఈ అంశాలన్నీ కూడా సీఎం చంద్రబాబుకు కూడా చెప్పానని గుర్తుచేశారు. సీఎంకు చెప్పిన అనంతరేమే సినిమాల గురించి నిర్ణయాలు తీసుకున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

**మంత్రుల ఫోన్లూ ట్యాప్ అవుతున్నాయి**
**బిఆర్‌ఎస్ నేత ప్రవీణ్ కుమార్ డిమాండ్**

**హైదరాబాద్,జులై 22(జై భీమ్ న్యూస్) :**

ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ పారదర్శకంగా నడుస్తుందన్న నమ్మకం లేదని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని బిఆర్‌ఎస్ తరపున కోరుతున్నట్లు ఆ పార్టీ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయమై గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని.. హైకోర్టుకు నివేదిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ అభద్రతాభావంలోకి నెట్టేశారని, భారత రాష్ట్ర సమితి కీలక నేతలతోపాటు- రాష్ట్ర మంత్రుల ఫోన్లనూ ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉల్టా చోర్ కొత్వాల్ కో ఢాంటే అన్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బీఆర్‌ఎస్ కీలక నేతలతో పాటు-.. తన మంత్రివర్గ సభ్యుల ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని తెలిపారు. మంత్రుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సౌత్‌ఫస్ట్ పత్రిక నిజాలు బయటపెట్టిందని పేర్కొన్నారు. ఇద్దరు మంత్రులు సరదాగా చేసుకున్న సంభాషణను సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ఆ సంభాషణకు సంబంధించి ఓ మంత్రిని పిలిపించుకుని క్లాస్ తీసుకున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేస్తూనే రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు. దీనికి భాజపా కూడా మద్దతిస్తోంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ప్రైవసీ లేకుండా పోయింది. సీఎం అక్రమ ఆదేశాలు, మెప్పు కోసం రాజ్యాంగ హక్కులను హరించేలా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల్ని వదలబోం. కేసీఆర్, కేటీఆర్ కాదు.. ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న రేవంత్‌రెడ్డి ముందు జైలుకు వెళ్తారు. సిట్‌కు ఇప్పటికే నేను సమాధానం పంపించాను. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్క అధికారినే పదే పదే విచారణకు పిలవడం సరికాదు. ఇతర అధికారులను కూడా పిలిచి విచారించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

**ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం**
**అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం**
**కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి**
**రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు**
**మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,జులై 22(జై భీమ్ న్యూస్):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీసులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీఫ్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ-సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ-సుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

## నిజాంపై ధిక్కార స్వరం మన దాశరథి

**నివాళి అర్పించిన మాజీమంత్రి కెటిఆర్**

**హైదరాబాద్,జులై 22(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం దాశరథి కృష్ణమాచార్య అని మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కవిగా, రచయితగా.. తన రచనలతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన దాశరథి శతజయంతి సందర్భంగా నివాళులర్పించారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించి ధిక్కార స్వరం వినిపించిన వైతాళికుడు. రుద్రవీణ, అగ్నిధార, కవితాపుష్పకం, పునర్నవం, అమృతాభిషేకం, తిమిరంలో సమరం లాంటి సంకలనాలు, అద్భుత కావ్యాలు రచించారు. పీడిత ప్రజల గొంతుకగా జీవించిన దాశరథి తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం. అంతటి మహాకవిని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం సముచితంగా గౌరవించింది. వారి పేరిట సాహితీ పురస్కారాన్ని ఏర్పాటు- చేసి.. జయంతిని అధికారికంగా నిర్వహించింది. ఆ మహనీయుడి రచనలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.

# హైదరాబాద్ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

**జిల్లా కలెక్టర్ హరిచందన**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



హైదరాబాద్ జిల్లాలో ఈనెల 25 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ప్రతి నియోజక వర్గానికి ఒక నోడల్ అధికారి, మండలాలకు ప్రత్యేక అధికారు లను నియమిస్తున్నట్లు కలెక్టర్ హరిచందన తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా ఈనెల 25 నుంచి రేషన్ కార్డుల పంపిణీ, మెడికల్ క్యాంపులకు సంబంధించిన షెడ్యూల్ సిద్ధం చేయాలని, భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సహకారం

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సహకారం అవుతుందని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ మంత్రి కొండా సురేఖ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చని మంత్రి సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేని పక్షంలో తనకు తెలియజేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని అన్ని అర్హతలు ఉన్న నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలోరాని ఆలోచన విధానం ఈరోజు సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్న బియ్యం సరఫరాఅవుతుందని తెలిపారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని మంత్రి సురేఖ తెలిపారు.

## ఈ నెల 24న కేయూకి రానున్న రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి

**కేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ వి రామచంద్రం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీని జూలై 24న సందర్శించనున్న రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి ముందుగా ప్రకటించిన తేదీ జూలై 23 (బుధవారం)కు బదులుగా, రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి జూలై 24 (గురువారం)న కాకతీయ యూనివర్శిటీకి రానున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే సమావేశం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో జరుగుతుందని ఆయన వెల్లడించారు. ముందస్తుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం – విద్యార్థి, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, పరిక్షల నియంత్రణ అధికారి, విభాగాల అధిపతులు, డీన్లు, యూనివర్సిటీ ప్రిన్సిపాల్‌లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, ఇతర స్టేక్‌హెూల్డర్లు – కేటాయించిన సమయానికి హాజరుకావాలని కోరారు.


## క్వార్జ్ కేసులో అక్రమాల పుట్ట

**మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ హస్తం**

**నెల్లూరు,జులై 22(జై భీమ్ న్యూస్):**

క్వార్ట్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఉచ్చు బిగుస్తోంది. విచారణలో వైసీపీ ముఖ్య నేతల భాగోతాలు బయటకొస్తున్నాయి. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భారీ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ మంత్రులు అనిల్ కుమార్, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో క్వార్ట్జ్ కుంభకోణంలో కీలక వ్యవహారాలని శ్రీకాంత్‌రెడ్డి చెప్పినట్లు- సమాచారం. గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో అనిల్ కుమార్ బ్యాచ్ వేల కోట్ల రూపాయల్లో మామూళ్ల వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అనుమతులు లేకపోయిన టన్ను క్వార్ట్జ్‌కి రూ.7 వేల నుంచి రూ.10వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇలా సంపాదించిన అక్రమ సొమ్ముతో మాజీ మంత్రి అనిల్ కుమార్ భాగస్వామ్యంతో పలుచోట్ల స్థిరాస్థి వ్యాపారాలు నిర్వహించాడు శ్రీకాంత్ రెడ్డి. క్వార్ట్జ్ అక్రమ సొమ్ముతో భారీగా భూములు కొనుగోలు చేసి వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు- అధికారులు గుర్తించారు. గూడూరు, చెన్నూరు రోడ్డులో వంద ఎకరాల భూమిలో గ్రీన్ మెడోస్ పేరుతో రియల్ వెంచర్ ఏర్పాటు చేశారు.

# మిరప పంటలో చీడలు పీడలు తెగుళ్లుపై అవగాహన సదస్సు







**మిరప పంటలో చీడలు పీడలు, తెగుళ్లు పైన అవగాహన కార్యక్రమం, వేప ఆధారిత ఉత్పత్తుల వేప నూనె, వేప పిండి పంపిణీ కార్యక్రమం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పీవీ నరసింహ రావు పశు వైద్య కళాశాల పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మామునూరులో డా రాజన్న ఆధ్వర్యంలో గవిచెర్ల, కొంకపాక, సుక్యా తండా, రాజ్ నాయక్ తండా, జయరాం తండా గ్రామాలలోని రైతులకు మిరప పంటలో ఆశించే చీడ పీడలు మరియు తెగుళ్ల అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యమం నిర్వహించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే వేప ఆధారిత ఉత్పత్తుల వేప నూనె మరియు వేపపిండి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డా. రాజన్న గారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, కేవలం రసాయనాలపై ఆధారపడకుండా, పర్యావరణ అనుకూలమైన జీవ ఆధారిత పురుగుమందులు, ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే వేప ఆధారిత ఉత్పత్తులను వాడాలని సూచించారు. వీటి ద్వారా చీడ పీడలు పురుగు మందుల నిరోదక శక్తి తగ్గుతుందని సూచించారు. అనంతరం డా. రాజు సమగ్ర సస్య రక్షణ శాస్త్రవేత్త మిరప పంటలో వచ్చే ప్రధాన చీడ పీడల పైన %-% నల్ల తామర పురుగులు, వైరస్ వ్యాధులు, ఎండు తెలుగు వంటి వాటిపై పూర్తి అవగాహన కల్పించారు. ఆయా తెగుళ్ల లక్షణాలు, గుర్తింపు లక్షణాలు మరియు నివారించే పద్ధతుల గురించి వివరంగా తెలియజేశారు. వేపనూనె మరియు వేప గింజల పొడి ఉపయోగాలు, మోతాదులు కూడా వివరించారు. డా. సౌమ్య మిరప పంట నారు మడి నిర్వహణ పద్ధతులపై రైతులకు మార్గనిర్దేశం చేశారు మరియు వేప గింజల పొడి ఉపయోగాన్ని నర్సరీ దశ నుంచే ప్రారంభించాలన్న రైతులను కోరారు దీని ద్వారా నెలలో పోషకాలు షోశించు శక్తి పెరుగుతుందని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా 13 మంది రైతులకు, గిరిజన ఉప ప్రణాళిక పథకం కింద 15 మంది రైతులకు వేప నూనె (10000 పీపీఎం) 1 లీటర్ బాటిల్ మరియు వేప గింజల పొడి 40 కిలోల బస్తాలను పంపిణీ చేశారు. రైతుల మధ్య సుస్థిర వ్యవసాయ విధానాల ప్రాచుర్యం, రసాయన వినియోగం తగ్గించడంపై అవగాహన మరియు పర్యావరణ హితమైన యాజమాన్య పద్ధతుల వినియోగాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.

## పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన ఆత్మకూరు సిఐ సంతోష్ కుమార్

**ఆత్మకూర్. జై భీమ్ న్యూస్**



వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ , ఆదేశాల మేరకు ఈరోజు మధ్యాహ్నం 12:15 గంటల నుండి 2 :00 గంటల వరకు, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూర్ సీఐ సంతోష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని మరియు రోడ్డు ప్రమాదాలు,డయల్100,షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డి.కవిత రమాదేవి అధ్యాపక బృందం, ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు షీ టీం నూతన చట్టాలు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన షీ టీం ఎస్ఐ సునంద

**తొర్రూర్. జై భీమ్ న్యూస్**



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేక్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తొర్రూర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ నందు తొర్రూర్ ఇన్స్పెక్టర్ జి ఉపేందర్ షీ టీం ఎస్సై సునంద సంయుక్తంగా కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై సునంద విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి ర్యాగింగ్ ఇవిటీజింగ్ ఫోక్సొ సైబర్ నేరాలు మానవ అక్రమ రవాణా మైనర్ డ్రైవింగ్ మత్తు పదార్థాలు డ్రగ్సులపై అవగాహన కల్పించారు అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని విద్యార్థులకు మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి ఉమెన్ కానిస్టేబుల్స్ ఐ మా భార్గవి స్వాతి పాల్గొనడం జరిగింది.

## పి-4పై ఎపిలో సర్వేకు సిద్ధం

**అమరావతి,జులై 22(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పి-4 కార్యక్రమంపై ప్రత్యేక సర్వే చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 12 ప్రశ్నలతో సర్వే నిర్వహించడానికి సిద్ధం అవుతుంది. గ్రామ వార్డు, సచివాలయ పరిధిలో సర్వే జరగనుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు.. ఇతర ప్రాంతాల్లో ఎవరున్నారు అనే అంశంపై సర్వే చేయనున్నారు. ఎన్ని ఆస్తులు ఉన్నాయి, ప్రభుత్వం ఇస్తున్న పథకాల వివరాలపై ఆరా తీసే ఛాన్స్ ఉంది. కారు ఉందా, బైక్, టీవీ, ఫ్రిజ్, భూమి ఉన్నాయా అనే ప్రశ్నలు సర్వేలో అడగనున్నారు. అలాగే, ప్రత్యేక యాప్ సహాయంతో ఏపీ సర్కార్ సర్వే చేస్తుంది. భవిష్యత్ లో ఉద్యోగం కావాలా, బ్యాంక్ లోన్ కావాలా లేదా బిజినెస్ పెట్టుకుంటారా అంటూ ఇలా వివిధ ప్రశ్నలపై సర్వే చేయనున్నారు. వ్యవసాయ రుణాలు, ఆదాయ అభివృద్ధి కోసం ఏం కావాలి అనే అంశంపై కూడా ప్రశ్నించనున్నారు. వచ్చే నెల 5వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్న ప్రభుత్వం.. ఆగస్ట్ 15వ తేదీ వరకు బంగారు కుటుంబాల వివరాలను ఏపీ ప్రభుత్వం ప్రకటించనుంది.

# ఘనంగా మహా కవి దాశరథి జయంతి వేడుక



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కవి ధీరుడు దాశరధి – దాశరధి జయంతి ఘనంగా నిర్వహణ కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో మహాకవి దాశరధి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖాధ్యక్షులు డా. మామిడి లింగయ్య మాట్లాడుతూ..'పద్యం అయినా, సినిమా పాట అయినా దాశరధి రాసింది ప్రతి మాట ఆణిముత్యమే. ఆయన రాశిలో వాసి ఉంది. తెలంగాణ సాహిత్యంలో ఆయన పాత్ర అపూర్వం. నేటి రచయితలకు ఆయన కవిత్వం ఆదర్శం కావాలి," అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, నిజాం నిరంకుశత్వాన్ని ధైర్యంగా ఎదిరించిన ప్రజాకవి దాశరధిని స్మరించుకుంటూ, పాలకమండలి సభ్యుడు డా. చిర్రా రాజు మాట్లాడుతూ %-%"నేటి సమాజానికి దాశరధి వంటి ధైర్యవంతులైన కవులు అవసరం. పసికవిత్వం కాదు, కసికవిత్వం కాదు %-% ప్రశ్నించే, పోరాడే సాహిత్యం రావాలి. నిజాం ప్రభుత్వాన్ని ఎదిరించిన దాశరధి గుండె ధైర్యం నేటి కవుల్లో కనిపించాలి," అన్నారు. ఈ కార్యక్రమంలో డా. మంతని శంకర్, డా. కర్రే సదాశివ్, తెలుగు శాఖ పరిశోధకులు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించండి

**మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్**

**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**


స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో హసన్ పర్తి మండలం పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని, విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను ఎఫ్ఎల్ఎన్ మిషన్ ద్వారా సాధించాలని, తరగతి గదిలో విద్యార్థులను ఆకర్షించేలా విద్యాబోధన జరగాలని పాఠ్యప్రణాళిక టి ఎల్ ఎం ద్వారా పాఠ్యాంశాలు బోధించాలని, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మెనూ ప్రతి పాఠశాలలో అమలు చేయాలని, ఆన్లైన్ డాటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యను పెంచిన ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్, రమాదేవి, రవికుమార్, ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem
జనరల్ న్యూస్ బుధవారం । జూలై । 23 । 2025


# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

**దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి**
**ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలుపరిష్కరించాలి**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు**
**లబ్దిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి**
**జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిపిఓలకు, జె.ఎన్.టి.యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగాపరీక్ష నిర్వహించాలన్నారు.

**ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు..**

పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళుతున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, సి.పి, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నాకూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైనలబ్దిదారులకు కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజాపాలనలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా... గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాచ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, డీఎంహెచ్వో అప్పయ్య, డీఈఓ వాసంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంలో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దాం






**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



అధికారులందరు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో మామూనూర్ పిటిసి వేదికగా త్వరలో జగరబోయే రెండవ రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై డ్యూటీ మీట్ పరిశీలన బృందంతో సభ్యులు, కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం మామూనూర్ పిటిసిలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా డ్యూటీ మీట్ పరిశీలకులు, పోలీస్ అధికారులతో కలసి పోటీలు నిర్వహిస్తున్న పిటిసిలో విభాగాల వారిగా పోటీలు నిర్వహించే ప్రదేశాలు ఆలాగే పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో వస్తువుండడంతో వీరికి అవసరమైన మౌలిక సదుపాయల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రధానంగా ఈ పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిధ్యం ఇస్తుండడంతో పోటీల నిర్వహణకై డిసిపిలు, ఎసిపిలు స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీలను నియమించడంతో పాటు, వారు నిర్వర్తించాల్సింన కార్యకలపాలపై సంబంధిత కమిటీ ఇంచార్జ్ అధికారుల పాత్రపై పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ పోటీలకు సజావుగా నిర్వహించేందుకుగాను చేయాల్సిన ఏర్పాట్లపై న్యాయనిర్ణేతలు, పరిశీలన నిపుణులు పోలీస్ కమిషనర్‌కు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ అతి పెద్దనగరంమైన వరంగల్ నగరంలో రెండవ డ్యూటీ మీట్ నిర్వహిస్తుండడంతో ఆనందంగా వుందని. ఈ పోటీల నిర్వహణకు నియమించిన కమిటీ సభ్యులు వారికి అప్పగించిన విధులను విజయవంతంగా పూర్తి చేయాలని, ఈ పోటీలకు సంబంధించి ఎలాంటి అనుమానాలు వున్నా తన దృష్టికి తీసుకరావాలని, పోటీలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అధికారులు ముందస్తూ ప్రణాళికతో పనిచేయాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ,సి.ఐ.డి ఎస్.పి రాంరెడ్డి, కమాండెంట్ రామకృష్ణ, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావుతో పాటు, వరంగల్ పోలీస్ కమిషనరేట్, సిఐడి, రాష్ట్ర సెక్యూరీటీ విభాగంకు చెందిన ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## పింగిళి కళాశాలలో దాశరథి శత జయంతి వేడుకలు

**ప్రొఫెసర్ బి చంద్రమౌళి**






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, వడ్డేపల్లి, హనుమకొండలో ఈ నెల 22న తెలుగు విభాగం ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి .చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి దాశరథికి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరుకు చెందిన కవి, రచయిత దాశరథి కృష్ణమాచార్య నిజాం రాజును ఎదిరిస్తూ రచనలు చేశారనీ, తెలంగాణ విముక్తి కోసం కృషి చేశారని, నా తెలంగాణ కోటి రత్నాల వీణ అని సగర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికీ ప్రేరణనందించారని ఎన్నో సినిమా పాటలను రచించి, సాహితీ గౌరవం తీసుకొచ్చారని, ఇలాంటి గొప్ప కవులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కూడా రచనలు చేయాలని ఆకాంక్షించారు. తెలుగు విభాగాధిపతి ఎస్.మధు మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్య జీవిత విశేషాలను, రచనల గూర్చి సమగ్రంగా తెలిపి, ప్రతి సంవత్సరం దాశరథి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సాహిత్యరంగంలో కృషిచేసినవారికి తెలంగాణ ప్రభుత్వం దాశరథి సాహిత్య పురస్కారం అందజేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామా రత్నమాల, ప్రొ. బి. సునీత, డా.రాజు, వైష్ణవి, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానంతరం నిర్వహించిన ఉపన్యాస పోటీలో శృతి, శ్రీవల్లి, పావనిలకు ప్రిన్సిపాల్ బహుమతులు అందించారు.

## బనకచర్ల కడితే తెలంగాణా ఎడారే

**కేయూ బిఆర్ఎస్వి ఇంచార్జ్ డా. జట్టి రాజేందర్**






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తయితే తెలంగాణ ఎడారే అని కేయూ బీఆర్ఎస్వీ ఇంచార్జి జట్టి రాజేందర్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఇంగ్లీష్ మరియు ఫార్మసీ విభాగాల్లో విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్ట్ కట్టడం వల్ల తెలంగాణకు జరిగే నష్టంపై ఆవగాహన కల్పించారు. వరద జలాల్లో తెలంగాణ వాటా తేల్చకుండా, తెలంగాణ ప్రాజెక్ట్ లకు అనుమతులు ఇవ్వకుండా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో కేంద్రం బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతులు ఇచ్చే కుట్ర చేస్తుందని, చంద్రబాబు - రేవంత్ రెడ్డి ల లోపాయకారి ఒప్పందంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రైతాంగం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న కూడా రెండేళ్ల నుండి కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్నారని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో, నేడు గోదావరి నది జలాల్లో మన హక్కులు మనం కాపాడుకునేలా, బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకోవాలని, అందుకు యువత సన్నద్ధం కావాలని జట్టి రాజేందర్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు రాష్ట్ర నాయకులు కందికొండ తిరుపతి, కేయు నాయకులు పస్తం అనిల్, సురేష్ వినయ్ రాజేష్ ప్రభు నిఖిల్, ఫార్మసీ, ఇంగ్లీష్ విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వియస్‌కు సిపిఎం నేతల నివాళి

**విజయవాడ,జులై 22(జై భీమ్ న్యూస్):**

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పూర్వ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి.ఎస్.అచ్యుతానందన్‌కు నివాళి కార్యక్రమం మంగళవారం విజయవాడలోని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ- సభ్యులు కె లోకనాథం, డి రమాదేవి, పార్టీ పూర్వ కార్యదర్శి పి మధు, ఇతర రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొని నివాళి అర్పించారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

**ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టాడుతున్నాయని వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8వేల కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థలలో షూ, టై, బెల్ట్, పాఠ్యపుస్తకాల దందాపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 నాడు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయవలసిందిగా తల్లిదండ్రులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# గత పాలకుల నిర్లక్ష్యంలో కాజీపేట కుంటు పడింది

**నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో కాజీపేటకు నూతన శోభ**
**కాజీపేట నుంచి సోమిడి రోడ్డు పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే నాయిని,కుడా చైర్మన్ ఇనగాల**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గత పాలకుల నిర్లక్షంతో కాజీపేట అభివృద్ధి కుంటు పడింది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున సోమిడి జంక్షన్ లో రూ.2 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న కాజీపేట నుంచి సోమిడి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కాజీపేట కు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేసిన మేము నేడు అధికారంలో వచ్చిన క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. రెండు డివిజన్ నడుమ ఉండే ప్రధాన రహదారి కావడంతో ప్రజా రవాణాకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో కాజీపేట్ నుంచి సోమీడి వరకు రోడ్డు పనులను చేపట్టామని అన్నారు.గతంలో కొంత మేరకు జరిగిన పనులను ఇప్పుడు పూర్తి స్థాయిలో చేపట్టామని తెలిపారు.నగర అభివృద్ధిలో కార్పొరేషన్, కుడా సమన్వయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సోమిడి జంక్షన్ అభివృద్ధికి రానున్న రోజుల్లో నిధులు కేటాయించి సుందరికరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలు, మండలాల పేర్ల మార్పు

**అమరావతి,జులై 22(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్లు మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీనికి సంబంధించి అధ్యాయనం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడుగురు మంత్రులతో ఉప సంఘాన్ని నియమించింది. మంత్రి వర్గ ఉప సంఘం కన్వీనర్గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో వెల్లడించింది. పరిపాలన సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఇక, జిల్లా రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం సూచించింది. సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం






**పేద ప్రజల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**
**కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట**
**ప్రతీ పథకం మహిళల పేరు మీదనే**
**కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు**

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

గత 11ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన పేద ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రైతు వేదిక నందు నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి డా భూక్యా మురళీ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేసి నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల సాకారం అయిందని అన్నారు. కేసముద్రం మండలంలో 4వేల839 మంది కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 51వేల 893 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని తెలిపారు. ఇంకా రేషన్ కార్డు రాని వారు మీ సేవా ద్వారా కానీ, తహసీల్దార్ కార్యాలయంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రతిపక్షాల కళ్ళకు కనిపించడం లేదని ఆరోపించారు. విమర్శలు చేసే ముందు ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, తలకు మించిన అప్పుల భారం ఉన్నా అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని మనమే కాపాడుకోవాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని, ఏ ప్రభుత్వాలు చేపట్టని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. దేశంలోనే వినూత్నంగా ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేద ప్రజల ఆకలి తీర్చిన ఏకైక ప్రభుత్వం కూడా కాంగ్రెస్ మాత్రమేనని కొనియాడారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ 21కోట్ల పంట రుణ మాఫీ, రైతు భరోసా, సన్నాలకు బోనస్ అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా సంక్షేమ పథకాల అమలుకు కొత్త బాష్యం చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. అనేక ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం ఎమ్మార్వో వివేక్, ఎంపీడీవో క్రాంతి, ఏపిఎం రాజీవ్, ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ రావుల మురళి డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పీటిసి బండారి వెంకన్న, జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు





**నిరుద్యోగ యువత అన్ని రకాల పుస్తకాలు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలి**
**ములుగు జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా**
**రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

నిరుద్యోగ యువతీ యువకులు జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ మహేందర్ జీల తో కలిసి జిల్లా కేంద్రంలో 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనంను, లైబ్రరీ బిల్డింగ్ లోపల 16.50 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, కొత్తగా నిర్మించిన టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ ఎంత ముఖ్యమో జ్ఞానం పెంపొందించుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి చేరుకొని పుస్తక పఠన చేసుకునే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యాలయాలు, లైబ్రరీలు ఎంతగానో దోహదపడతాయని, జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆరుబయట పుస్తక పఠనం చేయడానికి 10 లక్షల రూపాయలతో పలు రకాల చెట్లను పెంచడం, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుట జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని రోడ్లను విస్తరణ పరచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గ్రంథాలయాలలో పుస్తక పఠన చేసి ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరు ఏదైనా ఒక రూపంలో సహకరించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చెయ్యాలని, పోటీ పరీక్షల సమయంలో మధ్యాహ్న భోజనం అందించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు నైపుణ్యం పెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇప్పటికే ఒక ఐటీ రంగం ములుగులో ఏర్పాటు కాగా మరో రెండు ఐటి రంగాలను ఏర్పాటు చేయడానికి నాలుగు కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు పర్యాటకులు తెలిసే విధంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి పొందుపరిస్తామని, ములుగును ప్రేమిస్తున్నా అనే నినాదాన్ని వెలుగులోకి తేవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేయనున్న నూతన బస్టాండ్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠన ద్వారానే ప్రతి ఒక్కరికి అన్ని విషయాలు తెలుస్తాయని, ములుగు జిల్లా అటవీ ప్రాంతం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి మంత్రి సీతక్క తీసుకున్న చర్యలు ఎంతో గొప్పవని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ములుగు జిల్లా నేడు ఇంత అభివృద్ధి చెందడానికి విద్యనే కారణమని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో డిసిసి బ్యాంకు ములుగు బ్రాంచి నూతన ప్రాంగణ ప్రవేశంను తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాం రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.అలివేలు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి సి ఓ సర్దార్ సింగ్, డీసీసీబ్యాంక్ మేనేజర్ ఇంజపెల్లి తిరుపతి, తహసిల్దార్ విజయ భాస్కర్, డీసీసీబ్యాంక్ పాలక వర్గ సభ్యులు మాదుగుల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కక్కిరాల హరిప్రసాద్, దొంగల రమేష్, కొండ నరేందర్, లోకల్ పాక్స్ చైర్మన్స్ బొక్క సత్తి రెడ్డి,కాసర్ల కుమార స్వామి, పన్నాల ఎల్లారెడ్డి, డీసీసీబ్యాంక్ ఆఫీసర్స్ బ్యాంక్ సీఈఓ ఎండీ. వజీర్ సుల్తాన్, డీజీఎం జంపాల అశోక్, ఎజిఎం, నోడల్ ఆఫీసర్ గంప స్రవంతి, బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్, గ్రంథ పాలకులు బి సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజా ప్రతినిధులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితబస్సు ప్రయాణంలో రికార్డు

**200 కోట్లకు చేరిన జీరో టిక్కెట్ల జారీ**

**హైదరాబాద్,జులై 22(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. మహాలక్ష్మి పథకంలో భాగంగా మంగళవారం వరకు 199.60 కోట్ల జీరో టికెట్లు- జారీ చేశారు. రేపటితో అంటే.. జులై 23వ తేదీతో 200 కోట్లకు ఈ జీరో టికెట్ల జారీ చేరనుంది. దీంతో ఏడాదిన్నర రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మహిళల సంక్షేమంతోపాటు- వారి సాధికారతకు పెద్ద పీట వేసినట్లు- అయింది. ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన హామీని ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది. తద్వారా ఆర్టీసీ బస్సులో ంహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు- అయింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరిన జస్ట్ 48 గంటల్లోనే అంటే.. డిసెంబర్ 9వ తేదీన ఈ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం దేశప్రజలందరిని ఆకర్షించిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది ఈరోజు నూతన రేషన్ కార్డు ఇచ్చింది

**దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ..**
**కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు నిజమైన న్యాయం**
**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**చౌటుప్పల్: జై భీమ్ న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పట్టణంలోని బీఆర్కే కన్వేన్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాజ్ గోపాల్ రెడ్డి.చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను స్వయంగా అందచేసిన రాజ్ గోపాల్ రెడ్డి. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్పడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నారు కులాలకు అతీతంగా పార్టీలకతీతంగా నిజమైన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించడం చాలా సంతోషంగా ఉంది. గత పది సంవత్సరాలుగా చితికిపోయిన ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకుంటూనే.. నిరుపేదలకు ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో రేషన్ ద్వారా ఇచ్చే దొడ్డు బియ్యం దళారుల చేతిలోకి వెళ్తుందని, ప్రభుత్వ ఖర్చు చేసే ప్రతి పైసా నిజమైన పేదవాడికి ఉపయోగకరంగా ఉండాలని సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నాం అర్హులైన ఒక్క పేదవాడికి కూడా అన్యాయం జరగొద్దు రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నామో ఇందిరమ్మ ఇల్లు ఎలా ఇస్తున్నామో.. రాబోయే కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇప్పిస్తా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పెన్షన్లు ఇప్పిస్తా తెలంగాణ ఉద్యమంలో కొట్లాడి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వాళ్లకి 10 సంవత్సరాలలో నిరాశే మిగిలింది.ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండ నెరవేరుస్తాం.పదేళ్ల అధికారంలో ఉన్న ఇల్లులు ఇవ్వలేదు రేషన్ కార్డులు ఇవ్వలేదు, మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వలేదు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ.. కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు నిజమైన న్యాయం మీ ఆశీర్వాదం కాంగ్రెస్ పార్టీ పైన ఉండాలి.. మీ జీవితంలో మార్పు తీసుకొస్తుంది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది తెలంగాణ ఇచ్చింది.. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది ఈరోజు నూతన రేషన్ కార్డు ఇచ్చింది.. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క నూతన రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు.కనీసం రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు కూడా యాడ్ చేయలేదు కానీ ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన రేషన్ కార్డులు అందించడం అభినందనీయం పేద ప్రజలకు సన్నబియ్యం అందించడం మంచి పరిణామం గత ప్రభుత్వ మాదిరిగా కక్షపూరితంగా కాకుండా ఈ ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలని అధికారులు కోరుతున్నా.ఇండ్ల విషయంలో కానీ రేషన్ కార్డుల విషయంలో కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించింది పెద్దలు రాజ్ గోపాల్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాలని అధికారులకు చెప్పడం హర్షించనీయ పరిణామం ఎమ్మెల్యే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజల్లో ముందుకెళ్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఆర్డీఓ శేఖర్ రెడ్డి,ఏమ్మార్ఓ దీరు బాయి, మున్సిపల్ కమిషనర్,ఆర్ ఐ రామ్ రెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాబా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎర్త్ యూనివర్సిటీ ఇంచార్జ్ రిజిస్ట్రార్‌గా ఆచార్య వి. రామచంద్రం నియామకం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కొత్తగా ఏర్పాటైన "డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ", కొత్తగూడెం కు ఇంచార్జ్ రిజిస్ట్రార్‌గా కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నియామకాన్ని "డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ" ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ విన్నపంతో, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, సహాయ రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్ జారీచేసారు, ఆచార్య వి. రామచంద్రం 1991లో విశ్వవిద్యాలయంలో చేరారు. ఆయన అనేక పదవులు నిర్వహించారు ు అదనపు పరిక్షల నియంత్రణాధికారిగా, విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారిగా, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతిగా, పాఠ్య ప్రణాళిక కమిటీ అధ్యక్షుడుగా, దూర విద్య కేంద్ర సంచాలకుడుగా, కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ గా, విద్యా కళాశాల ప్రిన్సిపాల్ గా, పని చేశారు. ప్రస్తుతం ఆయన సైకాలజీ విభాగాధిపతిగా, జనవరి 31 నుంచి రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆచార్య రామచంద్రం కు 33 సంవత్సరాల బోధనా, పరిశోధనా అనుభవం ఉంది. ఆయన నేతృత్వంలో 8 మంది పరిశోధకులు డాక్టరేట్, 4 మంది ఎం.ఫిల్ సాధించారు. 47 సదస్సులు హాజరయ్యారుబీ 34 పైగా పత్రాలు సమర్పించారు. ఆయన రచించిన 2 పుస్తకాలు ముద్రితమయ్యాయిబీ 31 పైగా పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయి. ఆచార్య రామచంద్రం పొలిటికల్ సైన్స్, సైకాలజీ, విద్యా విభాగాల్లో డాక్టరేట్‌లను సాధించారు. ఆచార్య రామచంద్రం ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది.

## మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా క్షుణ్ణంగా వాహన తనిఖీలు



**ఏటూరు నాగారం, జై భీమ్ న్యూస్**

జూలై 23 నుండి ఆగస్టు మూడో తారీకు వరకు జరిగే మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఏటూరునాగారం, పోలీస్ స్టేషన్ పరిధిలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా ఏటూరు నాగారం ఎస్ఐ రాజకుమార్ తనిఖీలు చేయడం జరిగినది. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన, అనుమానాస్పద వస్తువు కనిపించిన పోలీసులకు సమాచారం అందజేయాలని తెలిపారు.

## 20లక్షల ప్రమాద భీమా చేక్ అందజేసిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్ఎం



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు- గార్ల బ్రాంచ్ పరిధిలో ఇన్సూరెన్స్ స్కీమ్స్ మీద గార్ల లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గార్ల బ్రాంచ్ లో ఖాతా కలిగిఉండి 1000/- ప్రమాద భీమా చేసుకొని గత 9 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన కట్టబోయిన వెంకటరత్నం తరుపున తన తండ్రి అయిన బిక్షం(నామిని) కి 20,00,000/-(ఇరవై లక్షల రూపాయలు) చెక్కును తెలంగాణ గ్రామీణ బ్యాంకు-వరంగల్ రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏజీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకోవాలి అని తెలియజేయడం జరిగింది.20 లక్షల చెక్కు అందుకున్న బిక్షం గార్ల బ్రాంచ్ మేనేజర్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సమావేశంలో ఏజీఎం చైతన్య కుమార్, నోడల్ అధికారి లావుడియా రాజు నాయక్ ,బ్రాంచ్ మేనేజర్, ఏ పి ఎంలింక్ సంస్థ నుండి శోభన్ మరియు రంజిత్ మరియు బ్యాంకు మిత్ర మంజుల మరియు మహిళ గ్రూప్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## హసన్ పర్తి మండల పశువైద్య అధికారి డాక్టర్ వక్కల క్రాంతి కుమార్ ప్రవర్తన అవినీతి అక్రమాలపై విచారణ

**డాక్టర్ క్రాంతి ఆవర్తన పై రైతులు ఆగ్రహం**
**డాక్టర్ క్రాంతి కుమార్ ని విధుల నుంచి తొలగించాలని రైతుల నిరసన**
**ప్రభుత్వం నుండి ఉచితంగా వచ్చిన మందులు ఇంజక్షన్లు అమ్ముకుంటున్నారని రైతుల ఆవేదన**
**రైతుల సమక్షంలో డాక్టర్ విచారించిన జెడి బాలకృష్ణ, ఏడి గోపాలకృష్ణ మూర్తిలు**



**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండల పశువైద్య అధికారి డాక్టర్ వక్కల క్రాంతి కుమార్ ప్రవర్తన అవినీతి అక్రమాలపై గతంలో జిల్లా కలెక్టర్ విచారణ జరిపి దుష్ప్రవర్తన పై వేరొక చోటికి డిప్యూటేషన్ పై పంపించడం జరిగింది. ఈనెల 22వ తేదీన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు జేడి బాలకృష్ణ, ఏడి గోపాలకృష్ణమూర్తిల బృందంతో కలిసి ఆస్పత్తి మండల కేంద్రంలోని ఫస్ట్ వైద్యశాలను ఆవరణలో రైతుల సమక్షంలో విచారణ జరపడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు డాక్టర్ వక్కల క్రాంతికుమార్ ప్రవర్తనపై లికితపూర్వకంగా ఫిర్యాదుల లేఖలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జెడి బాలకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో డాక్టర్ పై ఫిర్యాదు వచ్చాయని, అతని ప్రవర్తన రైతులతో సరిగా లేదని మండలంలోని కొందరు రైతులు తెలియజేయడం జరిగిందని, ఆదేశాల మేరకు విచారణ అధికారిగా రావడం జరిగిందని అన్నారు. ప్రజాప్రతి మండలంలోని రైతులు ఇచ్చినటువంటి లిఖితపూర్వక వాంగ్మూలాలను ఉన్నత అధికారులకు సమర్పించడం జరుగుతుందని తెలియజేశారు.




## మావోయిస్టు వారోత్సవాలలో భాగంగా ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత వాహన తనిఖీలు

**ములుగు, జై భీమ్ న్యూస్**





జులై 28 నుంచి ఆగస్టు 3 వరకు రానున్న వారం రోజులలో మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ముందస్తుగా ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని పత్తిపల్లి శివారు లో ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన, ఏజెన్సీలో తమ ఉనికిని కాపాడుకునేందుకు మావోయిస్టులు ఏదో ఒక ప్రాంతంలో,దుశ్చర్యలు కు పాల్పడే అవకాశం ఉందని ముందస్తుగా మరింత అప్రమత్తం అయ్యారు.ఈ సందర్భంగా వచ్చే పోయే వాహనాల ను తనిఖీలు నిర్వహించి అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని రాబట్టారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, సిబ్బంది పాల్గోన్నారు

## బిజెపిది బిసి వ్యతిరేక వైఖరి

**అందుకే రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోంది**
**బిసిల కోసం అవసరమైతే ఎంపిలు రాజీనామా చేయాలి**
**మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్,జులై 22(జై భీమ్ న్యూస్):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అసాధ్యం అనడం బీజేపీ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి మాట్లాడుతున్న తీరు దాని బిసి వత్యిరేకతను బయటపెట్టిందన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో ఇదే విధమైన రిజర్వేషన్లు అమలు అయ్యాయి. సుప్రీంకోర్టు ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పింది రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ప్రమాణితమైన సమాచారం, ఎంపెరికల్ డేటా ఉంటే వారు రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది, కేబినెట్ ఆమోదం తీసుకుంది, శాసనసభ ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదంతో అది ఇప్పుడు ఢిల్లీలో ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రిజర్వేషన్ల కోసం రాజీనామా చేయాలి. నిజంగా బీసీల పక్షాన నిలబడాలని ఉంటే, రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చూపాలి. లేకపోతే బీసీల పట్ల కుట్ర చేస్తూ ఉంటారని భావించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. అనాడు మండల కమిషన్‌ను వ్యతిరేకించింది బీజేపీయే. ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్లపై వక్రబుద్ధిని చూపిస్తోంది. తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఈ కుట్రను గమనించి రిజర్వేషన్ హక్కులను కాపాడేందుకు ముందుకు రావాలని పొన్నం పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీల పక్షాన నిలుస్తున్నారు. మా పీసీసీ అధ్యక్షుడు కూడా బీసీ వర్గానికే చెందినవారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. అదే సమయంలో, బీజేపీపై విరుచుకుపడుతూ, మీరు ముఖ్యమంత్రి బీసీ అని, సిఎల్పీ నాయకుడు బీసీ అని మభ్యపెడతారు. కానీ పార్టీ అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి ఇవ్వని మీరు, మళ్లీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. ఇది మీ అసలు స్వరూపం అని మంత్రి ఆరోపించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మేఘాలాయ ఘటన ఆధారంగా మూవీ



### ర్యూమర్లను ఖండించిన అమీర్ బృందం

సితారే జమీన్ పర్ విజయం తర్వాత బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి ప్రాజెక్ట్‌గా మేఘాలయ ’హనీమూన్ మర్డర్ కేసు’ ను తీయబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొత్తగా పెళ్లయిన రాజా రఘువంశీ హత్యకు గురికావడం, అతని భార్య సోనమ్ ఈ కేసులో నిందితురాలిగా ఉండటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన ఆధారంగా ఆమిర్ ఖాన్ ఒక క్రైమ్ థ్రిల్లర్ నిర్మించేందుకు ఆసక్తిగా ఉన్నారని, కేసు వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలన్నీ అవాస్తవాలని ఆమిర్ ఖాన్ తన టీమ్ ద్వారా స్పష్టం చేశారు. మేఘాలయ హత్య కేసు ఆధారంగా తాను ఎటు-వంటి సినిమాను తెరకెక్కించడం లేదని ఆమిర్ తెలిపారు. మరోవైపు ఆమిర్ ఖాన్ ప్రస్తుతం తన నిర్మాణ సంస్థలో పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే తన కొడుకుతో ఎక్‌దిన్ చిత్రాన్ని నిర్మిస్తున్న ఆయన తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయనున్నారు. ఇది 2026 ద్వితీయార్థంలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాగే ’మహాభారతం’ అనే తన డ్రీమ్ ప్రాజెక్ట్‌పై కూడా పనిచేస్తున్నారు.


# ఎన్టీఆర్ కోసం కథం సిద్ధం చేస్తున్న బాబీ

టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నీకల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది. చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హాల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది. ఇప్పుడు అంతే స్థాయి హై యాక్షన్ తో పవర్ఫుల్ స్టోరీ రాస్తున్నాడట బాబీ. గతంలో వీరి కంబోలో వచ్చిన జై లవ కుశ సూపర్ హిట్ గా నిలిచింది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన బాబీతో సినిమాను ఎప్పుడు చేస్తాడనేది ఇప్పుడు చర్చ.



# పెద్ది మూవీ కోసం విలేజ్ సెట్

’ఉప్పెన’తో సెన్సేషనల్ డెబ్యూ ఇచ్చిన బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో రామ్‌చరణ్‌తో పెద్ది మూవీ తెరకెక్కుతోంది. కథకు ప్రధానమైన సన్నివేశాలు విజయనగరం నేపథ్యంలో చిత్రీకరించాల్సి ఉంది. అయితే అక్కడి వాతావరణం షూటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో, ఆ సీన్లను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ వేసి తీయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సెట్ కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు- సమాచారం. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామా కాగా, ఇందులో రామ్ చరణ్ ఒక క్రికెటర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన చిన్న గ్లింప్స్‌కి అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. కథ, లుక్ విభిన్నంగా ఉండనుందని తెలుస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ట్యూన్స్ రెడీ అయ్యాయని సమాచారం. మాస్ నేపథ్యంలో సాగే కథకు రెహమాన్ ఇచ్చే మ్యూజిక్ ఎంతగా ఎలివేట్ చేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ- జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చిన ఆమె, వెంటనే రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేసింది. ఇక ’పెద్ది’ కోసం రామ్ చరణ్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాడు.. ఇటీ-వల ఆయన జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.





# ఉస్తాద్ భగత్ సింగ్‌లో మరో హీరోయిన్

### శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక

పవన్ కల్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం ’ఉస్తాద్ భగత్‌సింగ్’ సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్’లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె ’శ్లోక’ పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది. గబ్బర్‌సింగ్’ తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇకపోతే పవన్ నటించిన ’హరి హర వీరమల్లు’ జులై 24న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ లుక్‌కు అందరూ ఫిదా అయ్యారు. దీనిపై ఓ అభిమాని పోస్ట్ పెట్టగా.. దానికి హరీశ్ శంకర్ సరదాగా రిప్లై ఇచ్చారు. పవన్ ఉస్తాద్ లుక్ అదిరిపోయింది. ఓ అభిమానిగా హరీశ్ శంకర్ ఆయన్ని అద్భుతంగా చూపించనున్నారని అర్థమవుతోందని పోస్ట్ పెట్టారు. దీనికి దర్శకుడు రిప్లై ఇస్తూ.. ’తరతరాలుగా.. నరనరాల్లో ఆయనపై అభిమానం ఉప్పొంగుతోంది’ అని అన్నారు.